# Government City College (Autonomous)
# Hyderabad-500002

**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

## Report on Multilingual Poets Meet (World Poetry Day)

| | |
|---|---|
| Department | **Telugu** |
| Date | **21.03.2022** |
| Title | **Multilingual Poets Meet (World Poetry Day)** |
| Resource Persons | **Dr.N.Gopi, Juluru Gaurishankar, Mamidi Harikrishna, Poets from 13 different languages** |
| Summary | Department of Telugu, in association with the Telangana Sahitya Akademy has organized a Multilingual Poets Meet on 21st March 2022 on the occasion of World Poetry Day. The meet was sponsored by the Dept. of Language & Culture, Govt. of Telangana. Renowned poet and Sahitya Akademi awardee Dr.N.Gopi was the Chief Guest in the inaugural session of Kavi Sammelan. Addressing the gathering, he said that 'Poetry is a great art that communicates with the soul, and poetry provides a noble experience to man beyond all the senses, that it infuses life consciousness in humanity from time to time, that the highest position in the world is that of a poet. He also said that in England, poets are given unprecedented respect, and everything related to them is preserved for the inspiration of the upcoming generations. He said that Indian poetry has a high place in the world literature and due to such multilingual gatherings and poetry recitations; students will understand the diversity of different linguistic cultures. He said that it is rare occasion that a degree college organizing such a huge.<br>He congratulated the organizers that this program was desined in such a way to show the superiority of different languages and multifaceted culture of India. The poem recited by the Chief Guest on the occasion mesmerized the audience.<br>Sri. Juluru Gaurishankar, President of Telangana Sahitya Academy, participated as the guest of honor in the program, said that there is a need to encourage the creative inherent talent in the students. This can be achieved by not just teaching the curriculum, but by organizing programs like this will contribute to the cause. He said that such poets meet will motivate students who have a passion for poetry to excel as poets. He said that, to develop the creative spirit among degree college students across |

| | |
|---|---|
| | the state, the academy in collaboration with the Collegiate Education has announced that poetry competitions will soon be organized on the theme 'Unna Ooru-Kanna Tatli'.<br>Sri.Mamidi Harikrishna, Director of the Language and Culture Department, participated as a special guest in the program, said that it is commendable to organize a multi-lingual poetry gathering in the premises of City College, in a way that highlights the uniqueness of Hyderabad's culture & literature. Especially in the context of current international politics, it is appropriate and relevant to organize a poets gathering on the theme of 'War-Peace'. Harikrishna praised that City College is the focal point for the glory of Telangana language, culture and Telangana movement. He also said that Sahitya Academy and Department of Language and Culture are happy to work together with City College, which has a prestigious history of hundreds of years, and we will organize more programs with this college in the future.<br>Smt. Aijaz Sultana, Vice Principal, chaired the session and in her presidential remarks said that City College is the only educational institution where students of many Indian languages are studying, hence organizing this program is appropriate. Poets Yakub, Tagulla Gopal, Swachha (Telugu), Ramesh Karthik (Banjara), Narendra Roy (Dakkani Hindi), Govind Akshay (Hindi), Anil Raj (Malayalam), Rama Sharma (Sanskrit), Aparna (Marathi), Mukunda are among the poets in this gathering. Poems read in Rama Rao (Bengali), Arunasree (English), Sardar Salim, Farooq Shakeel (Urdu), Lingappa Gonal (Kannada) impressed the students and teachers. Dr. Koyi Koteswara Rao Assistant Professor of Telugu was the convener of the program. Dr. J. Neeraja, Assistant Professor of Telugu has coordinated the session. Faculty members of Department of Telugu Smt.Avadhanam Sujatha, Smt.N.Ananta Lakshmi, Smt.B.Katerina, Smt.Sujata Ajmira, Dr.Kamala Sudharani, Heads of various language departments Dr. S. Ramadevi, Dr. Rizwana Sultana, Dr. Vandana, Dr. Adi Ramesh and students participated. NSS and NCC volunteers under the guidance of NSS Officers Dr.Nagaraju, Smt.Jaya Kagada and Captain Varaprasad, have maintained the discipline and made the program a grand success. |
| Students Participated | 280 |

# Government City College (A)
# Hyderabad-500002

**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

## బహుభాషా కవి సమ్మేళనం

## (ప్రపంచ కవితా దినోత్సవం 21 మార్చి 2022)

ప్రపంచ కవితా దినోత్సవం 21 మార్చి 2022 సందర్భంగా తెలుగు శాఖ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో **బహుభాషా కవి సమ్మేళనం** నిర్వహించింది. కవి సమ్మేళన ప్రారంభ సభలో ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, సాహిత్య అకాడెమీ సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత ఆచార్య ఎన్.గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవిత్వం ఆత్మతో సంభాషించే గొప్ప కళ అని, కవిత్వం సకలేంద్రియాలకూ అతీతంగా మనిషికి ఉదాత్తమైన అనుభవాన్ని అందిస్తుందని, ఎప్పటికప్పుడు జీవ చైతన్యాన్ని మానవాళిలో నింపుతుందని, లోకంలో అత్యంత ఉన్నత పదవి అంటే కవిదేనని, ఇంగ్లాండులో కవికి అపూర్వమైన గౌరవం ఇవ్వటంతోపాటు, వారికి సంబంధించిన ప్రతివస్తువును జాగ్రత్తపరచి ముందు తరాల స్ఫూర్తికోసం భద్రపరుస్తారని అన్నారు. ప్రపంచ సాహిత్యంలో భారతీయ కవిత్వానికి ఉన్నత స్థానం ఉందని, ఇలాంటి కవి సమ్మేళనాల వలన విభిన్న భాషా సంస్కృతుల వైవిధ్యం విశిష్టత విద్యార్థులకు అర్థమవుతుందని చెప్పారు. ఒక డిగ్రీ కళాశాలలో ఇలాంటి బృహత్తరమైన కవిసమ్మేళనం నిర్వహించటం సాహసోపేతమని అన్నారు.

తెలంగాణ సాహిత్య అకాడెమీ, భాషా సాంస్కృతిక శాఖల సమన్వయంతో ఈ కవిసమ్మేళనం నిర్వహించటం ఎంతో ఆదర్శనీయమని తద్వారా ఆయా సంస్థల కార్యాచరణను, ఆశయాలను విద్యార్థులు తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. విభిన్న భాషల, బహుముఖీన సంస్కృతి ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా ఈ కార్యక్రమం జరగడం ముదావహమని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా గోపి గారు వినిపించిన కవిత అందరినీ అలరించింది.

కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న తెలంగాణ సాహిత్య అకాడెమీ అధ్యక్షులు శ్రీ జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ కేవలం పాఠ్యాంశాల బోధనే కాకుండా విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న సృజనాత్మక ప్రతిభను మరింత ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, అందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. కవిత్వం పట్ల అభిరుచి ఉన్న విద్యార్థులకు కవులుగా రాణించటానికి ఇలాంటి కవిసమ్మేళనాలు ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాల విద్యార్థుల్లో సృజనాత్మక స్ఫూర్తిని సామూహికంగా పెంపొందింపచేయాలనే సంకల్పంతో కళాశాల విద్యాశాఖతో కలసి అకాడెమీ 'ఉన్న ఊరు-కన్న తల్లి' అనే అంశంపై త్వరలో కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్నభాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు శ్రీ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ విలక్షణమైన హైదరాబాద్ సంస్కృతీ సాహిత్యాల విశిష్టతను చాటి చెప్పే విధంగా సిటీ కళాశాల వేదికపై బహుభాషా కవిసమ్మేళనం నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ప్రత్యేకించి ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయాల నేపథ్యంలో 'యుద్ధము-శాంతి' అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహించటం సముచితంగా, సందర్భోచితంగా ఉందని అన్నారు. ఈ కవి సమ్మేళనం ప్రపంచ శాంతిని ప్రబోధిస్తుందని అన్నారు. తెలంగాణ భాషాసంస్కృతుల వైభవానికి, తెలంగాణ ఉద్యమానికి సిటీ కళాశాల కేంద్రబిందువుగా ఉన్నదని హరికృష్ణ కొనియాడారు. ప్రతిష్టాత్మకమైన శత వసంతాల

చరిత్ర కలిగిన సిటీ కళాశాలతో కలసి సాహిత్య అకాడెమీ, భాషా సాంస్కృతిక శాఖ కలసి పనిచేయటం సంతోషం కలిగిస్తుందని, భవిష్యత్తులో ఈ కళాశాలతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఐజాజ్ సుల్తానా మాట్లాడుతూ అనేక భారతీయ భాషలకు సంబంధించిన విద్యార్థులు చదువుకుంటున్న ఏకైక విద్యాసంస్థ సిటీ కళాశాల అని, అందుకే ఈ కార్యక్రమం నిర్వహించటం సముచితంగా ఉందని అన్నారు. ఈ కవి సమ్మేళనంలో యాకూబ్, తగుళ్ళ గోపాల్, స్వేచ్ఛ (తెలుగు), రమేశ్ కార్తీక్(బంజారా), నరేంద్ర రాయ్ (దక్కని హిందీ), గోవింద్ అక్షయ్( హిందీ), అనిల్ రాజ్ (మళయాళం), రామ శర్మ (సంస్కృతం), అపర్ణ (మరాఠి), ముకుంద రామారావు (బెంగాలీ), అరుణశ్రీ (ఆంగ్లం), సర్దార్ సలీం, ఫరూక్ షకీల్ (ఉర్దూ), లింగప్ప గోనాల్ (కన్నడ) భాషల్లో చదివిన కవితలు విద్యార్థులను, అధ్యాపకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలుగు సహాయ ఆచార్యులు డా.కోయి కోటేశ్వర రావు సమన్వయ కర్తగా ఉన్న ఈ కార్యక్రమానికి తెలుగు సహాయ ఆచార్యులు డా.జె.నీరజ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తెలుగు శాఖ అధ్యాపకులు శ్రీమతి అవధానం సుజాత, శ్రీమతి ఎన్. అనంత లక్ష్మి, శ్రీమతి బి.కేతరీన, శ్రీమతి సుజాత అజ్మీర, డా.కమలా సుధారాణి, వివిధ భాషాశాఖల అధిపతులు డా.ఎస్.రమాదేవి, డా.రిజ్వానా సుల్తానా, డా.వందన, డా.ఆది రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు. డా.నాగరాజు, కెప్టెన్ వరప్రసాద్ నేతృత్వంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి వాలంటీర్లు ఉత్సాహంగా క్రమశిక్షణతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**Dept of Language & Culture**

## GOVERNMENT CITY COLLEGE (A)
Hyderabad

**Telangana Sahitya Akademi**

Cordially invites you to the

# Multilingual Poet's Meet

**on the occasion of**

# World Poetry Day

### 10.30 AM, Monday, 21 March 2022

Chief Guest : **Prof. N.Gopi**
Eminent Poet, Central Sahitya Akademi Awardee

Guest of Honour : **Sri Juluru Gowri Shankar**
Chairman, Telangana Sahitya Akademi

Special Invitee : **Sri Mamidi Harikrishna**
Director, Dept of Language and Culture

Chair : **Dr. P.Bala Bhaskar**
Principal, Govt City College (A)

### POETS

**Yakoob** (Telugu)
**Sweccha Votarkar** (Telugu)
**Tagulla Gopal** (Telugu)
**G.M.Rama Sarma** (Sanskrit)
**Narendra Rai Srivatsav** (Hindi)
**Aparna Lanjewar Bose** (Marathi)
**Prof.Lingappa Gonal** (Kannada)
**Sardar Saleem** (Urdu)
**Mukunda Ramarao** (Bengali)
**Ramesh Karthik** (Banjara)
**Aruna sri Medipally** (English)
**Govind Akshay** (Hindi)
**Dr. Farooq Shakeel** (Urdu)
**Anil Raj PS** (Malayalam)

Organized by
**Dept. of Telugu**
in coordination with
**Depts. of Hindi, Urdu, Sanskrit & English**

Guests speaking on the occasion.







**Poets reciting their poems**











**Press Coverage of the event**

# కవిత్వం ఆత్మతో సంభాషించే గొప్ప కళ



కార్యక్రమంలో పాల్గొన్న సుప్రసిద్ధ సాహితీ వేత్త,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య ఎన్.గోపీ పాదాలకు నమస్కరిస్తున్న తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్

చార్మినార్, మార్చి 21 ప్రభాతవార్త : కవిత్వం ఆత్మతో సంభాషించే గొప్ప కళ అని సుప్రసిద్ధ సాహితీ వేత్త,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య ఎన్.గోపీ అన్నారు.ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా భాషా సంస్కృతి శాఖ,తెలంగాణ సాహిత్య అకాడమీ,ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సిటీ కళాశాలో జరిగిన బహుభాషా కవి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ సాహిత్యంలో భారతీయ కవిత్వానికి ఉన్నత స్థానం ఉందని,ఇలాంటి కవి సమ్మేళాలను ఏర్పాటు చేయటం వల్ల విభిన్న భాషా సంస్కృతుల వైవిధ్యం విశిష్టత విద్యార్థులకు అర్థమవుతుందని తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ కేవలం పాఠ్యాంశాల బోధనే కాకుండ విద్యార్థులలో సృజనాత్మక ప్రతిభను మరింత ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ మాట్లాడుతూ సిటీ కళాశాలలో బహుభాషా కవి సమ్మేళనం నిర్వహించటం అభినందనీయమని తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో యాకూబ్, తగుళ్ల గోపాల్,స్వేచ్ఛ (తెలుగు),రమేష్ కార్తీక్ (బంజారా), నరేంద్రరాయ్ (దక్కన్ హిందీ),గోవింద్ అక్షయ్ (హిందీ),అనిల్ రాజ్ (మళయాలం)రామశర్మ (సంస్కృతం), అరుణ శ్రీ (ఆంగ్లం),సర్దార్ సలీం, ఫారూఖ్ షకీల్ (ఉర్దూ)లు భాషలో చదివిన కవితలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎజాజ్ సుల్తానా,డాక్టర్.జె.నీరజ,అవధానం సుజాత,డాక్టర్ రమాదేవి,డాక్టర్ రిజ్వానా సుల్తానా,డాక్టర్ వందన,డాక్టర్ నాగరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కవిత్వం.. ఆత్మతో సంభాషించే గొప్ప కళ



ఆచార్య ఎన్.గోపి పాదాలకు నమస్కరిస్తున్న జూలూరు గౌరీశంకర్

దూద్‌బౌలి: కవిత్వం.. ఆత్మతో సంభాషించే గొప్ప కళ అని సుప్రసిద్ధ సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత ఆచార్య ఎన్.గోపి అన్నారు. ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సిటీ కళాశాలలో భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్యం అకాడమీ, సిటీ కళాశాల తెలుగు శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన బహు భాషా కవి సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కవిత్వం సకలేంద్రియాలకు అతీతంగా మనిషికి ఉదాత్తమైన అనుభవాన్ని అందిస్తుందన్నారు. గౌరవ అతిథి తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐజాజ్ సుల్తానా, ప్రముఖ కవి యాకుబ్, తగుళ్ల గోపాల్, రమేశ్ కార్తీక్, నరేంద్ర రాయ్, గోవింద్ అక్షయ్, అనిల్‌రాజ్, రామశర్మ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి హైదరాబాద్
Tue, 22 March 2022
https://epaper.sakshi.com/c/66960820

DAILY शुभ लाभ

# कविता आत्मा के साथ संवाद करने की एक महान कला : प्रो. गोपी

## सिटी कॉलेज में बहुभाषी कवि सम्मेलन सम्पन्न



**हैदराबाद (शुभ लाभ ब्यूरो)।** प्रसिद्ध लेखक और साहित्य अकादमी पुरस्कार प्राप्तकर्ता प्रो. एन. गोपी ने कहा कि कविता आत्मा के साथ संवाद करने की एक महान कला है। विश्व काव्य दिवस के अवसर पर तेलंगाना के भाषा एवं संस्कृति विभाग और तेलंगाना साहित्य अकादमी के सहयोग से गवर्नमेंट सिटी कॉलेज के तेलुगु विभाग द्वारा संयुक्त रूप से आयोजित बहुभाषी कवि सम्मेलन में वे बतौर मुख्य अतिथि बोल रहे थे।

प्रो. गोपी ने कहा कि कविता सभी इंद्रियों से परे है और समय-समय पर मनुष्य में उच्चतम स्तर की जीवन शक्ति का संचार करती है। उन्होंने आगे कहा कि इंग्लैंड में कवियों को अभूतपूर्व सम्मान मिलता है और आने वाली पीढ़ियों की प्रेरणा के लिए कवियों की प्रत्येक वस्तु को सावधानीपूर्वक संरक्षित किया जाता है। उन्होंने कहा कि भारतीय कविता का विश्व साहित्य में एक उच्च स्थान है और इस तरह के काव्य पाठ छात्रों को इस प्रकार की सभाओं द्वारा विभिन्न भाषाओं और संस्कृतियों की विविधता को समझने में मदद करते हैं। उन्होंने कहा कि एक डिग्री कॉलेज में इस तरह के बहुभाषी कवि सम्मेलन का आयोजन करना एक साहसिक कार्य है।

जुलुरु गौरी शंकर, अध्यक्ष, तेलंगाना साहित्य अकादमी जो इस कार्यक्रम के विशिष्ट अतिथि भी थे ने कहा कि न केवल पाठ्यक्रम के शिक्षण को बल्कि छात्रों में निहित रचनातमक प्रतिभा को भी बढ़ावा देने की आवश्यकता है। मामिड़ी हरिकृष्णा, निदेशक, भाषा और संस्कृति विभाग तेलंगाना विशेष आमंत्रित व्यक्ति थे। उन्होंने कहा कि विशिष्ट हैदराबाद संस्कृति और साहित्य की विशिष्टता को उजागर करने के लिए गवर्नमेंट सिटी कॉलेज (ए) हैदराबाद में एक बहुभाषी कवि सम्मेलन आयोजित करना सराहनीय है। कार्यक्रम की अध्यक्षता करने वाली कॉलेज की वाइस प्रिंसिपल श्रीमती एजाज सुल्ताना ने कहा कि गवर्नमेंट सिटी कॉलेज (ए) हैदराबाद एकमात्र शैक्षणिक संस्थान है जहाँ विभिन्न मातृभाषा वाले छात्र पढ़ रहे हैं।

कवियों में याकूब, तगुल्ला गोपाल, स्वेचा (तेलुगु), रमेश कार्तिक (बंजारा), नरेंद्र राय श्रीवास्तव(दक्कनी हिंदी), गोविंद अक्षय (हिंदी), अनिल राज (मलयालम), राम शर्मा (संस्कृत), अपर्णा लांजेवीर (मराठी), मुकुंद रामा राव (बंगाली), अरुणा श्री (अंग्रेज़ी), सरदार सलीम, डॉ. फारूक श्कील (उर्दू), लिंगप्पा गोनल (कन्नड़) 10 भाषाओं के कवियों ने छात्रों और शिक्षकों को ख़ूब प्रभावित किया।

डॉ. कोई कोटेश्वर राव तेलुगु के सहायक प्रोफ़ेसर ने कार्यक्रम का समन्वयन किया और डॉ. जे. नीरजा, आईक्यूएसी समन्वयक ने कार्यक्रम का संचालन किया।

श्रीमती अवधाना सुजाता, डॉ. एस. रामादेवी, डॉ. रिज़वाना सुल्ताना और डॉ. एच. के. वंदना हिंदी विभागाध्यक्षा, सभी भाषा विभागों के अध्यक्ष, डॉ. नागराज, कैप्टन डॉ. वरा प्रसाद ने कॉलेज का नेतृत्व किया। श्रीमती अवधाना सुजाता ने धन्यवाद ज्ञापित किया।

Hyderabad Edition Mar 27, 2022 Page No. 12
Powered by : eReleGo.com

# ప్రపంచ సాహిత్యంలో భారతీయ కవిత్వానికి ఉన్నతమైన స్థానం

**చార్మినార్, న్యూస్‌టుడే:** ప్రపంచ సాహిత్యంలో భారతీయ కవిత్వానికి ఉన్నతమైన స్థానం ఉందని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య ఎన్.గోపి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ కవితాదినోత్సవాన్ని పురస్కరించుకొని భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ, ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగుశాఖ సంయుక్తంగా సిటీ కళాశాలలో నిర్వహించిన బహు భాషా కవి సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎప్పటికప్పుడు మానవాళిలో జీవ చైతన్యం నింపడంతో పాటు లోకంలో అత్యంత ఉన్నత పదివి అంటే కవిదేనన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, రాష్ట్ర సాంస్కృతిశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐజాజ్‌సుల్తానా, వివిధ భాషల కవులు తదితరులు పాల్గొన్నారు.

nadu

22-Mar-22 | Page 03

# ఆత్మతో సంభాషించే గొప్ప కళ 'కవిత్వం'

**హైదరాబాద్ సిటీ, మార్చి21 (ఆంధ్రజ్యోతి) :** కవిత్వం ఆత్మతో సంభాషించే గొప్ప కళ అని కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య ఎన్. గోపి అన్నారు. ప్రపంచ కవితాదినోత్సవం సందర్భంగా సోమవారం గవర్నమెంటు సిటీ కళాశాలలో తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ కలిసి బహుభాషా కవిసమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య ఎన్. గోపి మాట్లాడుతూ భారతదేశంలో కవిత్వానిది ఉన్నత స్థానమని అన్నారు. బహుభాషా కవిసమ్మేళనాల వల్ల వర్ధమాన, యువ కవులకు ఇతర భాషా, సంస్కృతులు, వైవిధ్యం పరిచయమవుతాయని పేర్కొన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ పాఠ్యాంశాల బోధనే కాక, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. యువతలో సాహిత్యాభిలాష పెంపొందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ స్థాయి విద్యార్థులకు త్వరలో 'ఉన్న ఊరు - కన్నతల్లి' అనే అంశంపై కవితా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, తెలుగు సహాయ ఆచార్యులు కోయి కోటేశ్వరరావు, నీరజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య గోపి

అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో 'యుద్ధం - శాంతి' అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. కళాశాల వైస్-ప్రిన్సిపాల్ ఐజాజ్ సుల్తానా సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖకవి యాకూబ్, యువకవి తగుళ్ల గోపాల్‌తో పాటు ముకుంద రామారావు (బెంగాలీ), ఫరక్ షకీల్ (ఉర్దూ), లింగప్ప గోనాల్ (కన్నడ), అరుణశ్రీ (ఆంగ్లం), నరేంద్ర రాయ్ (దక్కనీ ఉర్దు), గోవింద్ అక్షయ్ (హిందీ), అనీల్‌రాజ్ (మలయాళం), స్వేచ్ఛ (తెలుగు), రామశర్మ (సంస్కృతం), రమేశ్ కార్తీక్ (బంజారా) తదితరులు తాము రాసిన కవితలను పఠించారు.

PROCEEDINGS OF THE DIRECTOR, DEPARTMENT OF LANGUAGE & CULTURE
TELANGANA :: HYDERABAD
Present: Sri Mamidi Harikrishna, M.A., M.Ed., HDCM.,
Director

Proceedings No: B1/413/2022 Dated: 17-03-2022.

Sub: Department of Language & Culture – Financial Assistance to organize multilingual Kavi Sammelan on 21st March, 2022 at Government City College, Nayapool, Hyderabad on the eve of centenary celebrations and International Poetry Day by Dr. Koyi Koteshwar Rao, Programme Coordinator, Government City College, Nayapool, Hyderabad – Administrative Sanction Orders - Issued – Reg.

Ref: 1. G.O.Rt.No.444, Dt.20-07-2015 of YAT & C (CA) Department.
2. G.O.Ms No.27, dated 7-2-2005, Finance TFR I Dept.
3. Lr.Dt.15.03.2022 from Dr. Koyi Koteshwar Rao, Programme Coordinator, Government City College, Nayapool, Hyderabad.

* * *

ORDER:

Dr. Koyi Koteshwar Rao, Programme Coordinator, Government City College, Nayapool, Hyderabad vide reference (3) cited has submitted proposal for organizing multilingual Kavi Sammelan on 21st March, 2022 at Government City College, Nayapool, Hyderabad on the eve of centenary celebrations and International Poetry Day.

2. In this regard, permission is hereby accorded for an amount of Rs.50,000/- (Rupees Fifty thousand only) for organize the above said multilingual Kavi Sammelan by Dr. Koyi Koteshwar Rao, Programme Coordinator, Government City College, Nayapool, Hyderabad.

3. The Terms and Conditions are as follows:

a. The organizer must and should keep "Telangana Govt. Logo" on the Flex, Banners and every photograph.
b. The organizer should announce on the Dias that the multilingual Kavi Sammelan is sponsored by the Department of Language and Culture, Government of Telangana.
c. The organizer must and should produce the Invitation, Photographs, Press Clippings and Video CD/DVD.
d. On completion of the program, the Organizer should produce original Bills and their Receipts / Vouchers and and also two set of Xerox copies of total bills to be furnished separately to the extent of financial support made by the Dept.
e. Advance Stamped Receipt of Organization for total amount sanctioned by the Dept. enclosing Xerox copy of first page of Bank Passbook / Cheque of Orgn. / Organizer.
f. Work Order Copy / Admn. Sanction Order copy.
g. The Organizer should and must furnish the list of participating along with payment details to them in a separate sheet.
h. The Agency / Individual have to follow T & C, whichever is applicable to them.
i. If the work carried by the Agency / Individual is not as per T & C, the Director is competent to deduct the amount / withdraw the Financial Assistance to that extent.

DIRECTOR

To
Dr. Koyi Koteshwar Rao, Programme Coordinator, Government City College, Nayapool, Hyderabad, Ph: 9440480274.
The Accounts Officer, Department of Language & Culture, Hyderabad.
Copy to the Pay and Accounts Officer, Telangana, Hyderabad.
Copy to the bill/SF.